ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంపుటి

ఆదివారం 15-9-1963

సీరియల్ నవల:

చిగురించిన ... పిలుపులు

(క్రిందటివారం తరువాయి)

13

సాయంత్రం మధు డ్యూటీనుంచి దిగి డిపోలో తనాట ఖ్యామ్ అప్పచెప్పి ఇవతలకు వస్తుంటే అబ్రహాం ఎదురై 'హలో మధూ— డ్యూటీ అయిపోయిం దేమిటి?' అని పలుకరించాడు. 'అవు' వన్నట్లు తలూపాడు మధు.

"ఉమారాణి అడగటానికికూడా నాకు ముఖం చెల్లడంలేదు మధూ!.... జరిగిం దంతా పీడకల అనుకో. క్షమించు.... జరోజనుంచీ పద్మకూడా ఎంతో బాధ పడుతున్నది.... మొన్న నెప్పుడో సినిమాలో ఎక్కిందటగా!" అన్నాడు అబ్రహాం.

"మిస్టర్ అబ్రహాం! నేను ఎవరినీ నిందించదలచుకోలేదు.... జరోజు జరిగిన సంఘటన మూలంగా ఎటువంటిచిత్రాలు జరిగేవో అవగాళముందో తెలుసుకో గలిగాను."

"నీవు క్షమించానని అనకపోతే పద్మ మనస్సుకు శాంతి ఉండదుమధూ!... దయ యుంచి ఒక్కసారిరా.... అని అబ్రహాం మధు చేతులుపట్టుకున్నాడు బ్రతిమాలు కున్నట్లు.

"నేను అక్కడకువచ్చి చెప్పితా ఇవే మాటలు! పద్మ తనుతప్పింది తప్పని తెలుసు కొని పశ్చాత్తాప పడిందంటే అదేచాలు"

ఈమాటలే నీవు వ్యయంగా చెప్పే పద్మ రంతోషపడుతుంది మధూ!.... ప్లీజ్!" "ఆశగా చూస్తూ అన్నాడు అబ్రహాం.

మధు కొన్ని క్షణాలు సమాధానం ఇవ్వలేకపోయాడు.

"ఏమిటి నన్నుకం?... జరోజు అంతకు తెగించిన మనిషి ఇంకేమైనా చేయ గలడు.... నిజంగానే పద్మ జరిగినదానికి పశ్చాత్తాప పడుతున్నదా?.... లేకపోతే తండ్రి—కూతురూ కలిసి ఏమైనా ఎత్తు వేస్తున్నారా?" అన్న ఆలోచనలు అత నిలో చురుకుగా వరుగెత్తాయి.

"ఏమిటి మిస్టర్ మధూ— వందేహి న్నావ్!.... ఒక పొరి తప్పు చేసి వ శాళ్ళను నీవుకూడా ఎప్పుడూ నిందితులు గానూ, అనుమాని తులు గానే భావి స్తావా? అబ్రహాంమాటలు మధు బాధాసి న్యాన్ని దెబ్బతీశాయి. నిజానికి అతనికి వెళ్ళడం ఇష్టంలేకపోయినా "అప్పుడు జరిగిన పరాభవంకంటే ఇంకేం జరుగు తుందిలే" అనుకొని 'సరే—పోదాంపద' అంటూ అబ్రహాంతో బయలుదేరాడు మధు.

మధును చూడంగానే పద్మ పమిట నిండుగా కప్పుకొని లేచి నిలుచుని 'నన్ను క్షమించండి.... మిమ్మల్ని చాలా అవమానపరిచాను' అంటూ అ త ని పాదాలు పట్టుకుంది.

"ఏమిటిది పద్మా—లే" అంటూ మధు వెనక్కు జరిగాడు.

"ఉహూ.... మీరు క్షమించానంటే మీ పాదాలను వదలను."

"నిన్నూ—నన్నూ అందరినీ క్షమిం చాల్సింది ఆ భగవంతుడే పద్మా! మనం మానవమాత్రులం.... తప్పులు చేస్తుం టాము. మన తప్పుల్ని మనం తెలుసు కొని, మంచిమార్గాన్న నడవడమే మన ధర్మం.... ఇంకలే!"

"అవును.... క్షమించమని కోరడానికి కూడా అర్హత ఉండాలి." అంటూ అతని పాదాలముందే చతికిలపడి కన్నీళ్లు పెట్టు టుంది.

"ఛా!.... ఏడుస్తున్నావా?.... నిన్న నీవు కించపరుచుకు. టావెందుకు పద్మా!.. నిజంగా మనస్ఫూర్తిగా క్షమిస్తు న్నాను.... ఇంకలే" అంటూ మధు ఆమె భుజాలు పట్టుకుని లేవదీశాడు.

పద్మ పమిటచెంగుతో కళ్లు తుడుచు కొని ఓ కుర్చీలో కూర్చుంది. అబ్రహాం బట్టలు మార్చుకొని వచ్చాడు. అతని వెనకాలే శైలజ ప్లేటులో బిస్కెట్ ప్లేట్లతో టీకప్పులతో వచ్చింది. 'తిను కోండి" అంటూ పద్మ ఒక ప్లేటు మధుకు అందించింది.

"ఇంతతొందరగా పద్మలో మార్పెలా వచ్చింది?" మధు బిస్కెట్‌ను ఆలోచ నగా కొరుకుతూ ఆమెవంక చూశాడు.

నిరాడంబరమైన అలంకరణలో పాధా రణమైన దుస్తులతో సంపారపడుంగా ఉంది పద్మ. ఆ చూపులో జీవితపశంగాని దుర్భిక్షతగాని లేక, నిర్మలత్వం, నిశ్చ లత్వం ప్రతిఫలిస్తున్నట్టుగా ఉన్నాయి.

పద్మ మౌనంగా అప్పుడప్పుడు మధు వంక చూస్తూ టీ త్రాగుతున్నది అబ్ర హాం ఏవో కబుర్లు చెప్పుకు పోతున్నాడు శైలజకూడా ముభావంగానే ఉంది. ఇంతలో డేవిడ్ అక్కడకు వచ్చేటప్పటికి "హలో డేవిడ్, రా కూర్చో!" అని ఆహ్వానించాడు అబ్రహాం. పద్మ ముసి ముసి నవ్వులతో సదుకు కూర్చుంది పద్మ వాలకంలో ఏదో త్రొత్తదనం మ్మరిం చింది మధుకు. శైలజ డేవిడ్‌కు టీ తీసుకురావడానికి లోపలకు వెళ్ళింది.

అబ్రహాం మధుకూ డేవిడ్‌కూ పర స్పరం పరిచయంచేసి "పద్మతో ఇతనికి మేరేజ్ సెటిల్ అయింది మిస్టర్ మధూ!.... శైలజకుకూడా ఇతకు ముందే వివాహం ఖాయమైంది." అన్నాడు.

"వేరీగుడ్!.... కంగ్రాట్యులేషన్స్ పద్మా— సేంటుయు మిస్టర్ డేవిడ్!" అంటూ మధు డేవిడ్‌తో కరచాలనం చేశాడు. పద్మ సిగ్గుపడింది.

"థాంక్సు.... మా మ్యారేజికి మీరు తప్పకుండా రావాలి అన్నాడు డేవిడ్.

"ఓ తప్పకుండా!"

"ఇంకా డేట్ నిర్ణయంకాలేదు మధూ.... ఇన్విటేషన్ పంపిస్తాను.... రావడం మాపేవు సుమా! "అన్నాడు అబ్రహాం!

"సరే— ఇంకనేను వెడతాను. "అంటూ మధు లేచి అందరిదగ్గరా సెలవు తీసుకొని బయలుదేరాడు.

....

మధు ఇంటికివచ్చేటప్పటికి సరోజతో కబుర్లుచెబుతున్న గోపి "ఏబాబా!.... డ్యూటీ ఆరుగంటలకే అయిపోయిం దేమో, ఇప్పుడా రావడం?.... వెళతా నని బయలుదేరేటప్పటికి, నీవు వచ్చే వేళయింది ఉండమని అ త్తయ్యా, సరోజ అంటే ఎదురుచూస్తూ కూర్చున్నా" అన్నాడు.

"ఏమంత తొందర— ఎంతసేపైం దేమిటి నివువచ్చి"

"అయిదుగంటలకే వచ్చాను ... అది సరేగాని బాబా, వీళ్ళొచ్చి వాల్గురోజు లైందిగదా— చెప్పవేలదేం?.... రావ డానికి వీల్లేకపోతే ఓ కార్డు ముక్క వ్రాయొచ్చుగా."

"తిరుబడి ఎక్కడుందోయి!"

"అవున్లే.... తిరుబడి ఎందుకుంటుంది. పెద్ద ఆర్టిస్టువి అయిపోతుంటివి...."

"అఘోరించావులేగాని, మీ పాన్నే మంటున్నాడు.... మళ్ళీ ఉత్తరమేమైనా వ్రాశాడా?" బట్టలు మార్చుకుంటూ అడిగాడు మధు.

"ఉత్తరాలకేం భాగ్యం— వస్తూనే ఉన్నాయి.... నిన్నటికే రాశాడు— సికింద్రాబాద్‌లో పిల్లి ఉంది చూసి రమ్మని.

"ఇంకేం, పెళ్ళి చూసిరండి బావ గారూ!" అంది సరోజ.

"ఎక్కడినుంచి వచ్చిం దామాట?" అంటూ గోపి సరోజవంక కొంటెగా చూసేటప్పటికి విగ్గుపడుతూ వెళ్ళి పోయింది.

"ఇంతకూ పిల్లను చూడ్డానికి వెడు తున్నావా లేదా?" అని ప్రశ్నించాడు మధు.

"చూడటంకూడా యెందుకుబాబా— వాళ్ళకదోళ్ళు.... మూడు రోజులు పోయాక నాన్నకు ఉత్తరం వ్రాసేస్తా, పిల్ల నచ్చలేదని.

వంటింటిలోంచి ఈ మాటలన్నీ వింటున్న జానకమ్మగారువచ్చి "బాగుంది రోయ్— చూడకుండానే ఉత్తరంవ్రాస్తె తర్వాత బైటపడదూ? అంది.

"ఒక్కసంగతి ఆలోచించుకో గోపీ!.... మేమా కట్నం ఇవ్వలేముగదా, మామ య్యకు ఇప్పుడు కట్నంమీద మోజు పుట్టి.... నీవు ఆయనను ఎగ్గొట్టడం అంత మంచిదికాదనుకుంటా.... సరోజ కంటే ఆ అమ్మాయి ఇంకా బాగుండ వచ్చుకదోమో కదా" అన్నాడు మధు.

"ఛాల్లే ఊరుకోబావా— నీవుకూడా ఆమాటే అంటావేం?" సరోజకంటే బాగుండక్కరలేదు!" అన్నాడు గోపి.

ఖాళీ ఉపదేశాలు ఎవరూమాట్లాడలేదు.

"ఇంక వెడతాను అత్తయ్యా!" అంటూ లేచాడు గోపి.

"భోజనంచేసి వెళ్ళు గోపీ!" అంది జానకమ్మ మధుకూడా ఆ మా టే అన్నాడు.

"ఉత్తరాలేం రాలేదమ్మా?"

"ఏవో వచ్చాయి.... అమ్మా సరూ— ఉత్తరాలెక్కడ పెట్టావే?" అంది జాన కమ్మ

సరోజ గదిలోకివచ్చి ఉత్తరాలు తీసిచ్చింది

"భోజనంచేసి కూర్చోండి నాయనా!"

"వద్దిండి" మధు ఉత్తరాలు త్రాయ రులో పెట్టి గోపితో భోజనానికి లేచాడు

"నీకితిభోజనంచేసి ఎన్నాళ్లో అయిన ట్టుంది అత్తయ్యా!.... ఆ వాస్టళ్లో తిండి అభోరించినట్టు ఉంటుంది." భోజనం సేస్తూ అన్నాడు గోపి.

"ఏమిటో బాయనా, మీ బాన్న చెప్పుడూ వెడసరితనమే.... నీ శాలేజీ చదువు మూలంగానైనా అన్నయ్యకు మేము కనిపించాంగదాఅనుకున్నాను.... ఆయనమాటలు నమ్మి సరోజకు సంబం ధాలు వెతకనక్కరలేదుగదా కలిసిన సంబంధమని మురిశాను.... అట్లా మారి పోతాడనుకోలేదు " అంది జానకమ్మ.

"బాన్న ఆమనోగాబే అయిపోయిం దేమిటి అత్తయ్యా?.... ఆయన మ్మారాడుకదా అని నేను మారుతా నేమిటి.... నీకావిచారం అక్కరలేదు."

"ఏమోబాబూ!.... నీవిట్లా అంటావు గాని అన్నయ్య పట్టుదల మనిషి.... ఆయనకిష్టంలేనిది నేచేంచేసినా నష్టపడేది మనమే!.... ఇంతకూ దానికెవరు రాసి పెట్టున్నారో?"

"నీకానందేహం అక్కరలేద తయ్యా! జాన్నను నేను దాటికి పస్తానా."

"గోపీ నీవు తొందరపడి మీబాన్నతో తగవు పెట్టుకోకు.... మేము నీకేమో మారి పోతానుకుంటాడు.... మే ము నిన్ను నిర్బంధిస్తామేమోనని భ య పడకు.... నీవు ఏదిచేసినా బాగా ఆలో చించి చెయ్యి.... నీవు సరోజను చేసు కోకపోయినా మన బందుత్వానికి ఏ అంతరాయం కలగరాదనే మేము కోరేది." అన్నాడు మధు. గోపి ఒకపారి మధువంక చూసి తల దించుకున్నాడు

మధు — గోపి భోజనంచేసి గదిలోకి వచ్చేటప్పటికి రఘు మధును కేకవేశాడు.

"నేను వెడతాను బావా పొదు పోయింది" అనిచెప్పి. జానకమ్మ దగ్గర సెలవుతీసుకొని, సరోజకు కళ్ళతో సేదెప్పి వెళ్ళిపోయాడు గోపి.

మధు పక్కభాగంలోని రఘు గది లోకి వెళ్ళాడు. సీత బాళ్ళిద్దరికి తమల పాకు బీడాలు కట్టి యిచ్చింది. రమ పక్కగదిలో కూర్చుని చదువుకుంటు న్నది

"నీ తత్వానికి—ఈ కండక్టర్ ఉద్యో గానికి ఎలా సరిపడుతున్నది మధూ?" అన్నాడు రఘు.

"ఏ చేయమంటావు....అందరికి అభి రుచికితగిన ఉద్యోగాలు దొరుకుతాయా ఎదోఒకటి.... అదికూడా దొరక్క ఎ.త మంది బాధపడటం లేదూ?" అన్నాడు మధు

"నీ అభిరుచికి తగిన ఉద్యోగం దొరికితే ఇది మానేస్తావా"

"సూటిగా చెప్పకూడదుటండీ — ఈ క్లాస్ ఎగ్జామినేషన్ అంటా దేనికి ? అంది సీత.

"హేండీ ప్రాబ్లమ్స్‌లో డిశెంబర్ పోస్టు ఇంకోటి వచ్చిందట. జీతం 250 దాకా యిస్తారని విన్నాను— నీరుకావాలా? సిగ రెట్ ఖుట్టించి ఇంకోటి మధుకుయిస్తూ అన్నాడు రఘు.

"అంత కంటేనా...."

"అయితే రేపు ఒక అప్లికేషన్ వ్రాయి—నిన్ను తీసుకువెళ్ళి పరిచయం చేస్తా....మనకు తెలిసిన వాళ్ళున్నా రులే,"

"ఓ—ఆలాగే పెడదాం."

"ఆ ఉద్యోగం వస్తే మాకు పార్టీ ఇవ్వాలండోయ్!" నవ్వుతూ అంది సీత.

"ఉత్తపార్టీ యేమిటి — ఉన్నదే యిస్తా అన్నాడు మధు.

"అమాటన్నారు. ఇచ్చిచా ఇవ్వక పోయినా అదేచాలు" తమాషాగా అంది సీత.

"థాంక్యూస్ గడు పుదగ్గరకుపడు తున్నది మధూ—ఇంకెప్పుడు మొదల పెడతావు నీ జొమ్మ.

"ప్రారంభిస్తాలే." అంటూలేచాడు

(మిగతా 4వ పేజీలో)

రచన: సింగరాజు లింగమూర్తి



ఉన్నత హిమాలయ శ్రేణులలో నిలిచి మాతృభూమి రక్షణలో నిమగ్నులై ఉన్న సైకునిలను మంచునుండి ఆచ్ఛాదించడంకోసం మన దేశంలోని సాంకేతిక నిపుణులు ప్రత్యేక దుస్తులను రూపొందించారు. నిద్రించేటప్పుడు ఉపయోగించే సంచీ సూటూ, శిరస్త్రాణం మొదలైన వస్తువిశేషనుషా పై చిత్రంలో చూడవచ్చు.

మనమూ - మన సాహిత్యము:

వైవిధ్యానికి నిర్వచనం

క్రిందటివారం శ్రీ పాతూరి ప్రసన్నం గారు సహృదయంతో వ్రాసిన వ్యాసం చదివాను. నిజంగా భారి అను మానాలు సాధారణమైన ఒక వాతకు నిలోకలిగేవి అవడంలో ఏమిసందేహం లేదు. సిమాజములోని పాతకులందా ప్రసన్నగారి వంటివారే అయినట్టయితే అసలింతకష్టమూ దుస్థితి ఆంధ్ర సాహి త్యానికివచ్చి వుండేదే కాదు—వారిని

ముదిగొండ శివప్రసాద్

హృదయ పూర్వకంగా అభినందిస్తూవారి ప్రశ్నలకు కొన్నిటికి సమాధానం చెప్ప డానికి ప్రయత్నిస్తున్నాను.

ఆంధ్ర సాహిత్యంలో బహుదృష్యామో హాలు బయలుదేరాయనేది నగ్నసత్యం. అయితే దీనిని వెంటనే అంగీకరించడానికి అందరి మనస్సులూ అంగీకరించవు. కొందరు తమకు అయిష్టమయినది కన్ప డితే తిరుగబడతారు అదితమోగుడానికి ఉదాహరణ, అట్టివారు కొత్తచౌదరి కొవకుచెందుతారు. అయితే కొందరు తమకు నచ్చకపోయినంత మాత్రాన, మనమ్ము మెచ్చక పోయినంతమాత్రాన త్రోసిపారెయ్యకుండా సమస్యా పరిష్కా రానికి మార్గాలను అన్వేషిస్తూ వుంటారు. వారు జిజ్ఞాసువులు. ప్రసన్నగారు ఆ సాత్వికులకోవకుచెందుతారు. వారు తమ వ్యాసంలో సాహిత్యానికి వైవిధ్యం అవసరమా? కాదా? అవసరమయితే మఱి శ్రీ శ్రీ. ఆరుద్ర. చలంగ్రంథా లను. బురద, చెత్త, కామం, అని కొట్టి పారెయ్యడం తగునా? అందరూ ఒకే స్థాయిలోప్రాయరుకదా? అలాగనికాగా ప్రాయలేనివాళ్ళ చేతుల్లోంచి కలాలు లాగితాలూ లాక్కోవడం న్యాయమా? సాహిత్యంలో శ్రమికుల కళ్ళనీళ్ళు చూచి శ్రీ శ్రీ, శ్రీలలాధలను చూచి చలం కవిత్వం ప్రాళారుకదా? వాటికి స్థానంలేకుండా ఎలాపోతుంది ?? అని ఈ రకంగా హరి ఆలోచనారళిచెల్లింది ఇందులో రెండు అంశాలున్నాయి. ఒకటి సిద్ధాంతము రెండు ఉదాహరణ. సిద్ధాంతానికి సంబంధించినంతవరకూ ప్రసన్నంగారితో నేను ఏకీభవిస్తాను. వేవేమిటి ప్రాచీనమహాకవులూ అలంకార శాస్త్రజ్ఞులూ అంగీకరించారు. అయితే ఆ సిద్ధాంతాలకు వారిచ్చిన ఉదాహర ణలు మాత్రం సరియైనవికావు. నిజానికి అది వారి లోపంకూడాకాదు. ఈ వాదు సాహిత్యరంగంలో గోబెల్స్ ప్రచారం సాగుతున్నది. దాని ప్రభావానికి అత్య ధికులు లోబడుతున్నప్పుడు ఒక కిరణం ప్రసన్నంగారి మీద కూడా పడింది అంతే!!

ఇప్పుడు ప్రధానంగా మనం చర్చించ వలసింది సాహిత్యానికి వైవిధ్యం అవ సరమా కాదా. అని సాహిత్యానికి వైవిధ్యంమనేది జీవన సూత్రమని వప్పుకుంటూ అంగీకరించారు.అసలు వైవిధ్యం లేకపోతే మూసపోత విధానమేతయా రైతే. అది వైజాకమ్యూనిస్టు పాలనయగంలో పిల్లవసుచరిత్రలు అవు తాయి. అంతేకాని అది ఉత్తమ సాహిత్య గ్రంథాలు మాత్రం కావు. వైవిధ్యం భావంలోనూ భాషలోనూ అవసరమే. ప్రాచీ నులూ దానినే పాటించారు ప్రాచీన కాలంలో దశవిధ రూపకాలుండేవి. కావ్యాలు, నాటకాలు, ప్రబంధాలు వాధీమెదలైన విధ ప్రక్రియలూ ఏక కాలంలోనే మహోద్ధృతంగా వెలిసిన సంగతి మనకుతెలుసు. అలాగే ఇతి వృత్తంలోనూ ప్రాచీనులు వైవిధ్యం పాటించారు. రామాయణం వేటికి పౌరాణికం అయింది కాని వాల్మీకిబాటికి సాంఘికమే భారతమూ సాంఘికకథయే మృచ్ఛకటికం ఏమిటి! చక్కని అపరాధ పరిశోధక గ్రంథం అన్నమాట. కాళి దాసు ప్రాచీనుడే ఏమిటి!! ఒకటి ప్రాచీ నకం మరొకటి చరిత్రాత్మకం. వెఱోక

(మిగతా రేవ పేజీలో)

అన్వేషణ

"అభిమన్యు"

ఉసూరు మంటూ వచ్చివాలు కుర్చీలో కూలబడిన శివరామయ్య చేతికి దిన పత్రికంది చాడుబాను. అంతటి నిస్తా ణలోను పేపరు తిరగేయపాగాడు శివ రామయ్య.

వాసు ప్రక్కగా నిల్చుబ్బాడు.

'అమ్మను కాఫీ పట్టుకరమ్మనరా?' అని మొదటి పేజీ త్రిప్పేశాడు.

పిత్రవాక్య పరిపాలనారం వాసు లోపలికెళ్ళాడు — గుణుసుకుంటూనే వాడికి కాఫీ పారలంటే పిచ్చి. అందువ్న క్రీడారంగం అంటేమహాపిచ్చి

మనస్సును ఆహ్లాదపరిచే వార్త లు మృగ్యం! పేపరు మూడో పుటకు మారింది! ఏదో ప్రకటన దగ్గర ఆగిపో యిన శివరామయ్య కళ్ళు ముళ్ళు పెట గుచ్చినటు నీళ్ళతో నిండి పోయాయి.

కాఫీ వమ్మగారు కాఫీ పట్టు కొచ్చింది! పేపరుచాటునుంచే కన్నీళ్ళు తుడుచుకుని కాఫీ అందుకున్నా. ఆరని చారలు ఆయన అవస్థను ఆమెకు విశ దపరిచినయి! శరంలో ఎవడు కొంపవదిలి పారిపోయిన ఏకటన కనబడిదా శివ రామయ్యకు నీళ్ళు తప్పవు: మగవాడి కన్నీళ్ళు చూచిన కన్నతల్లికి కుండ పోతా తప్పదు! రాఘవమ్మగారు దుఃఖాన్ని అదుపులోకి తెచ్చుకోలేకగా ఆయన కాఫీ కాఫీజేసి, కప్పు వాసుకి

కథానిక

చ్చాడు! వీళ్ళ కన్నీళ్ళ గారకి కారణం తెలియని వాసు అమ్మవంక దీనంగా జూచి. తండ్రి చేతుల్లోని పేపరు లాక్కుని అవతల వడ్డాడు.

కాసేపు దంపతులు మౌనంగానే విల పించి, మాట్లాడుకోవడమూయేమీలేక ఎవరికివారు దూరంగా తప్పుకున్నారు.

పది కాలాలపాటు ప్రాణాలను నిలు పుకుందామని ఆశాటపడి వచ్చిన గుమా స్తాలు పంతుళ్ళు వగైరాలతో పార్కు కిటకిటలాడుతోంది! బాళ్ళకడి ఒక దురాశే అన్నట్లు, వరసగా వెళ్ళిన అరడజను ఆర్టిస్టు బస్సులు యింత దుమ్ముగా ధూమంతో కలిపి ప్రసాదించినయి! 'ధన్యోస్మి' అనుకోక తప్పలేదు అందరూ! ఆ కోనిదల్లా ఓ మూలన చేరగిలబడి కూర్చున్న శివ రామయ్య. ప్రక్కనే వున్న మరో యువకుడు.

ఏదో మాట్లాడాలని శివరామయ్య తాప తయం:

అంగుళం ఎత్తుగా పెరిగివున్న వచ్చి గడిని పిచ్చిగా పీకేస్తున్నాడు యువ కుడు!

ఏమడగాలన్నది కాదు, ఎలా అడ గాలన్నది శివరామయ్య సమస్య!

వాతావరణం ప్రశాంతతకు ఎంత విరుదంగా వున్నా. పెద్ద వాడ న్న సంగతి గుర్తుకొచ్చింది! అంతకంటె బల మైన అవసరం—

'రఘువాథ్ గారూ. మిమ్మల్ని ఒక సందేహం తీర్చమంటున్నాను.' అని అడి గారు మెల్లగా.

రఘువాథ్ గుండెకు పాక్ తగిలి నట్లయింది!

'నేను తీర్చలేనేమో!'

అతని కంతం జీరవోయింది!

శివరామయ్య నవ్వేశాడు—బలవం తంగా.

'అబ్బే మరి అంత నిష్ఠూరమైంది కాదు'

'అదేమిటో నాకు తెలుసు—'అను కున్నాడు లోపల, బయటకన్నాడు—

'సూటగా అడగండి—అని.

'మీయింట పేరు?'

శివరామయ్యగారునిశితంగా చూశాడు.

రఘువాథ్ మాట్లాడలేదు!

వాలుగంగులాల చతురప్రా కారంలో వచ్చిగడ్డిని యేరిపోశాడు.

'క్షమించండి. మిమ్మల్ని బాధపరిస్తే!' శివరామయ్య వెంటనే చెప్పుకున్నాడు

'లేదండీ. ఇప్పటికే ఎన్నోసార్లు మీరడగటం, నేను చెప్పటం జరిగిపో యింది జ్ఞాపకంలేనిదల్లా మీకే:....'

అతని కన్నులు చెమర్చినాయి!

శివరామయ్య మరి ప్రశ్నించలేదు ఆయన లేచిపోతుంటే జాలితో రఘు వాథ్ గుండె మూలిగింది!

* * *

శివరామయ్యకు నిద్ర పట్టలేదు! రఘువాథ్ తప్పక అబద్ధమాడుతున్నా డనిపించింది! ఏ పుణ్యాత్ముడో పేరదీసి పెంచి పుంటాడు! పేరు మార్చకపో యినా, ఇంటిపేరు మార్చేశాడు! బి ఏ. బి ఇడి. చదివితే మాత్రం పంతులు పంతులే! ప్రకటనలో బడి పంతులు! నిజంగా రఘువాథ్ మరెవరి సంతానమో అయితే యీ బడి పంతులు కావటం ఆపంతవం! ప్రకృతి విరుద్ధం! తను బడి పంతులు, తనకొడుకు కానివాడు. ఆ పేరుగల వాడు బడిపంతులు కావటా నికి నమాజం వప్పుకోదు. అంతేమరి, యీ సిద్ధాంత రీత్యా, రఘువాథ్ తన కొడుకే! ఏ కలవాడి కొంపలో పడాడో దరిద్రాన్ని జూచి భయంతో అబద్ధం చెబుతున్నాడు! తను కోర్టుకు వెళ్ళితే ....అవును యీ మధ్య తను పిచ్చి వాడై పోతున్నాడని పిల్లలు సైతం హెచ్చరిస్తున్నారట, మొన్న హెడ్ మాష్టర్ చెప్పాడు. అంతా పిచ్చికాదని వారించటానికి బ్రైంలేకపోయింది. రఘు వాథ్! ఆహా! ఎంత చక్కని పేరు తన కాబుది! తనే ఆ మహా భక్తుని పేరు కోరిపెట్టుకున్నాడు! భక్తుడు కాగపోగా దెవవ బడివంతులై కూర్చున్నాడు! ఆ పేరులోని చక్కదనం తన గుండెల్ని పిండేస్తున్నది! ఎన్నిసార్లు డిగినా నిజ మే చెప్పడు! రాకిగుండె! నిజమే మరి! తన శిలాన్ని లోకానికి తెలిపితే అంత గొప్ప విరుదే ప్రసాదిస్తుంది!

ఉపాధ్యాయుడు తను! బ్రైనింగ్ చదివి కాలర మనస్తత్వ శాస్త్రాన్ని మదించి మరి వృత్తిని చేపట్టాడు!

అందరివట్ల శాస్త్ర ప్రకారం వర్తిం చినా 'స్వ' దగ్గరికొచ్చేసరికి విఫ్ల మైంది!

అహాళ, తన్నో కీరాతకునిగా చిత్రించుకొని వుంటాడు రఘువాథ్!

తను ఆరవ తరగతికి క్లాస్ టీచర్‌గా వుండే రోజులు:

మొదటి పీరియడ్ ఇంగ్లీషు పాఠం! పాఠపాఠంలో ప్రశ్న లడుగుతున్నాడు తను! కాసులో లోలోగా కలకలు చెల రేగింది! అదంతా చదవని వాళ్ళది! ఎలాగో అల్లరిని పక్కబాటు జేసి నా, ముందు బెంచి నుంచి గుసగుసలు విని

(మిగతా 4వ పేజీలో)

యుగకర్త భారతీయ కళాకారుడు

అవనీంద్రనాథ్ టాగూర్

ఇరవయ్యో శతాబ్దపు ప్రథమ దశ కంలో, భారత జాతీయ సాంస్కృతిక పునరుజ్జీవనకోసం వంగరాష్ట్ర కళా కారులు ఒక పెద ఉద్యమాన్ని తీసుక వచ్చారు. వంగ రాష్ట్ర పరిధులను దాటి ఆ ఉద్యమం, యావద్భారతాన్నీ మేల్కొ ల్పింది.

ఆ ఉద్యమానికి ఆధ్వర్యం వహించి

యస్. తుల్యయేవ్

నది ప్రముఖ కళాకారుడు, ఉజ్వల దేశ భక్తుడూ అయిన అవనీంద్రనాథ్ టాగూర్. శతాబ్దాల తరబడిగా కొన సాగిన బ్రిటిష్ వలసాధిపత్యపుదారుణ ఫలితంగా భారతీయ కళ, సంస్కృతులు అప్పటికి పతనావస్థను చేరుకున్నాయి ఆయన ప్రాచీన భారతీయకళను పునరుజ్జీ వింప జెయ్యటం మొక్కటేకాదు. ఆధునికీకరించి ఆ కళా సంప్రదాయాన్ని ఉన్నతస్థాయికి తీసుకపోవటం ప్రధాన దర్శంగా పెట్టుకొన్నారు.

పృథజాత్మక కృషి ప్రాచీన భారత కళ. భావ వ్యక్తీకరణారీతులు పటిష్ఠ పరచమైనవి, వైవిధ్యం కలవే అయి నప్పటికీ స్థూలంగా సంప్రదాయ బద్ధమై ఆశ్రయితో కొత్తదనమంటూ లేకుండా పోవటమూ, అందరూ ఒకే వస్తువును ఆశ్రయించటమూ పరిపాటి అయింది అలంకరణకు భావంకంటే అధికతర ప్రాధాన్యాన్ని ఇవ్వటమూ జరిగింది. వర్ణ చిత్రణలో, అవనీంద్ర నాథ్ టాగూర్, పరోపా, దూర ప్రాచ్య పాంకేతిక రీతులను ప్రవేశపెట్టి, భారతీయ కళావద్ధతికి ఒక కొత్త రూపును సంతరించిపెట్టారు. కాగా పరంపరగా, మనమృద్ధంగా ఆయన అనేక చిత్ర రచన లనుచేసి ఒక నవశైలిని వ్యాప్తికి తెచ్చి భారత కళా సముద్ధరణానికి యుగకర్త, ఉపదేష్ట అయినారు. ప్రకృతికీ, జాతీయ భావనకూ నన్నిహితంగా వుండే ఆయన ధార్మిక దృష్టి, మానవ తాదర్శం ని స్పృహ ప్రజా వ్యాధారయాన్ని చూర గొన్నాయి. వ్యక్తిత్వమూ, విలక్షణత గల ఆయన శైలి, అపార సృష్టిని ప్రతి రూపింప జెయ్యగలిగింది ఆయన కళ కోసం కళ అవలేదు. ఆ తొత్తడ్డి పనకు కళను ఆయన రమ్యమైన సాధనగా మలచి వేసారు.

రవీంద్రనాథ్ టాగూర్ జపాన్‌లో పర్యటించినప్పుడు కుమారైకు అక్కడి నుంచి ఒక లేఖను వ్రాస్తూ, భారతీయ కళకు, అస్తిత్వాన్ని, ఉజ్వల భవిత వ్యాన్ని సృష్టించి పెడుతున్న అవనీంద్ర నాథ్ టాగూర్ కృతులవంటి కృతులు అరుదైనవని. ఆయన కళకి ఒక వ్యక్తి త్వాన్ని సృష్టించి పెడుతున్నారని ఉల్లేఖించారు.

వంగ రాష్ట్రంలో నవయుగారంభం వంగ రాష్ట్రంలో ఆ ఉద్యమావిష్కు రణతో ఒక నవయుగమే మొదలైంది అవనీంద్రులు పాత, కొత్తలకు కల్పించిన మేలయిన కలయికవల్ల ప్రాచీన కృతులుకూడా మళ్ళీ వెలుగుకు

(మిగతా రేవ పేజీలో)

భారతీయ కళలపై సోవియట్ పండితుని ఉద్గ్రంథం

మాస్కోలోని కళల చరిత్ర ఇన్స్టి ట్యూటులో ప్రొఫెసర్ సెమ్యోన్ త్యులాయెవ్ "భారతీయ కళ" అనే విషయంపై ఒక థీసిస్‌ను వ్యాసాన్ని. అందజేసి డాక్టర్ బిరుదులు పొందారు. భారత కళలలో అపార పాండిత్యాన్ని గడించిన యీ ప్రసిద్ధ సోవియట్ విద్యా ధ్యయన వేత్త పై వ్యాసాన్నే ఆధా రంగా తీసుకొని అదే శీర్షికతో ఒక గ్రం థాన్ని రచించారు.

ప్రొఫెసర్ త్యులాయెవ్ మాస్కో లోని ప్రాచ్య విద్యాధ్యయన ఇన్స్టి ట్యూట్‌లో భారతదేశంగురించి విద్య నభ్యసించి 1927 లో పట్టభద్రు లయ్యారు. "భారతకళల ప్రథమదశ, అనివ్వర్తి" అనే విషయంపై 1948 లో ఒక వ్యాసాన్ని వ్రాసి మాస్టర్ డిగ్రీని పొందారు.

మాస్కో విశ్వవిద్యాలయంలోనూ, తదితర విద్యాసంస్థలలోనూ అనేక సం వత్సరాలు భారతకళను గురించి బోధిం చారు. ఈయన సోవియట్ భారత సాం స్కృతిక సంబంధాల సంఘంలో ప్రముఖ సభ్యుడు. భారతకళలపై వ్యాసాలు వ్రాసి పత్రికల్లో అనేకాము ప్రచు రిస్తూ, ఉపన్యాసాలిస్తూ, సోవియట్ భారత స్నేహసంబంధాల అభివృద్ధికి పాటుపడ్డారు. ఈయన సోవియట్ ప్రజ లకు స్నేహపాత్రులైన భారతప్రజల సంస్కృతిని సోవియట్ ప్రజలకు పరి చయం చేయడంలో అశేషమైన కృషి చేశారు. ఈ కళారంగంలో విజయవంత మైన కృషి చేయడంవల్లనూ, కళలలో సోవియట్ విద్యాధ్యయన వాలివృద్ధికి పాటుపడడం వల్లనూ వీరికి "రష్యన్ సైన్సెస్ కళాపీఠ" అనే బిరుదు అభిం చింది.

ప్రస్తుతం ప్రొఫెసర్ త్యులాయెవ్ మాస్కోలోని కళల చరిత్ర యిన్స్టి ట్యూట్‌లో ప్రాచ్య కళాశాలకు అధి కారిగా పనిచేస్తున్నారు. వీరు ప్రధా నంగా భారత కళలకు సంబంధించిన తొంభై గ్రంథాలను ప్రచురించారు. ఈ ప్రఖ్యాత విద్యాధ్యయనవేత్త యిటీవల రచించిన "భారతీయకళ" అనే గ్రం థాన్ని వీరు తమ జీవిత కాలమంతా చేసిన కృషికి సమీక్షగా పరిగణించవచ్చు

భారతీయ సంఘనిర్మాణంలోనూ కళ పరిణామ విధానాలోనూ, సిద్ధాంతాల లోనూ వస్తున్న మార్పులు కళలను ఎట్టిరంగాలకు కలిపివేసినది దృష్టిలో పెట్టుకొని వీరు తమ గ్రంథంలో భార తీయ కళాభివృద్ధి చరిత్రను విశదీకరిం చారు భారతకళల గత చరిత్రసంకోచా లకంటే విస్తరించి చూసినట్లయితే అది ఒకనిర్దిష్టమూ సుస్పష్టమైన భావంలేని అదర్శరహిత మైన రూపాలను ఎప్పుడూ సృష్టించ లేదనీ అందుకనివిన్నంగా అది భావ వ్యక్తీకరణలో అర్థవంతమైన, సంజ్ఞా పూరితమైన రూప

చిగురించిన విలువలు

(8వ పేజీ తరువాయి)

మధు.

"కూర్చోండి—అప్పుడే లేచారేం"? చేతిలోఉన్న మ్యాగజైను పక్కకు పెడుతూ సీత అన్నది.

"బాగానే ఉంది—మనతో కబుర్లు పెట్టుకు కూర్చోంటే ఎట్లా—లైంపెస్ట్. ఏ బొమ్మయినా వేయచ్చు—లేదూ వేయటానికి ఆలోచించవచ్చు"అన్నాడు రఘు.

మధు నవ్వుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు.

మధు డ్రాయరులోంచి ఉత్తరాలు తీశాడు.

శ్రీ మధుసూధనరావుగారికి నమస్కారములు.

ఆర్యా,

మీరు రెండుకథలకూ పేసే పంపిన బొమ్మలు అందాయి. మేము ఇచ్చిన సూచనల ప్రకారమే వేశారు.

హాస్య రస భరితమైన కార్టూను కథలు మా పత్రికలో సీరియల్ చేయదానికి నిర్ణయించామని తెలుపుటకు సంతసిస్తున్నాము. మా దృష్టిలో మీరు కూడా ఉన్నారు. ఈ కార్టూను కథలు హాస్య ప్రధానమైనవి. అయినప్పటికి నీతియుతమైనవిగా ఉండాలి. మీరు త్వరలో ఏదైనా ఆలోచించి పేసి పంపగలరని విశ్వసిస్తున్నాము.

పన్నిటి బలుకు, తర్వాత పేసిపంపిన రెండు కథల చిత్రాలకు కలిపి రూ.50కి చెక్కు పంపుతున్నాము. అందినట్లు తెలుపగలరు.

"బాగుంది — మంచి అవకాశమే యిస్తున్నారు. వీళ్ళు....ఇదంతా మాధవిచలువ." అనుకుంటూ చెక్కుమరోసారి చూసుకొని, ఉత్తరమూ, చెక్కూ మడచి కవరులో పెట్టి, రెండో కవరు తెరిచాడు.

"డియర్ మధూజీ,

నమస్కారములు.

ఈ మధ్య మీకు కథలూ బాగదలు బాగా అలవాటైపట్టుండే అని వప్పుకున్నాను, మీ ఉత్తరంచూచి....ఒక్కొక్కప్పుడు బాగదలు భరించడంకూడా కష్టమే సుమండీ!....పైగా ఒకపారికి నాలుగుపార్లు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఇందులో నేనుచేసిందేముందండీ మీరు వాకథకు బొమ్మలు వేయకుండా ఉంటే పత్రికకు మీ పంపగలిగేదాన్ని?.... నా కథకంటే దానికి మీరు వేసిన బొమ్మలే చాలా బాగున్నాయని నా ప్రేంధ్సూ పొగిడారు. పత్రికాజాళ్ళు మీ మెరిట్ గుర్తించబట్టే, ఇంకా బొమ్మలు వేసి పంపమని కథలు పంపారు. మనలో మనకు కృతజ్ఞత లేమిటండీ? ఇకముందు నుంచీ మన ఇద్దరిమధ్యా ముఖ్యంగా మీరు నాకు ఇలా కృతజ్ఞతలు తెలుపకుండా ఉంటే చాలా సంతోషిస్తాను.

"తప్పిపోయిన ముహూర్తం" కథను గూర్చి మీ అభిప్రాయం తెలియజేశారు. థాంక్సు. "అప్పుడు నేనుఅక్కడ ఉన్నటయితే ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకునే వాడిని" అని వ్రాశారు. మీ సహృదయతకూ, పంస్కారానికీ నా అభినందనలు కాని "తమదాకా వస్తేగాని తెలియదన్న" సామెత మీకు తెలుసుగా.... చాలామంది ఇలా అదర్శాలు చెప్తూనే ఉంటారు. చివరంటా నిలవగలిగే వాళ్ళను వ్రేళ్ళమీద లెక్కించవచ్చు.... ఇలా వ్రాస్తున్నానని మీరేమీ చిన్న బుచ్చుకోరుకదూ! లోకంతిరు వ్రాశాను ఏం నేను పెట్టిన శిక్షలో పస్సెన్సూ లేదన్నారు. — ఒప్పుకున్నాను. ఏం చేయను—అప్పుడు మరోటితో చాలా ఇక ముందునుంచీ శిక్షలు పెట్టడంలో శ్రద్ధ తీసుకుంటూంటాండి.

ఏమిటి—ఆరోజు నేను కనిపిస్తానేమోనని కాలేజిదగ్గర నిలబడ్డారా?.... నేనవలు కాలేజీకిపోలేదులెండి అయినా మధుగారూ, నన్ను ఎలా గుర్తు పట్టగలరని నిలబడ్డారు. జాగ్రత్తండోయ్— నేనే అనుకోనా ఏ పిల్లనైనా వలుకరించేదు ఎప్పుడైనా....అందులో మా కాలేజీ పిల్లల్లో భలే గడుసుపాళ్ళున్నారు—శృంగ భంగం చేస్తారు ఎందుకైనా మంచిదని వ్రాస్తున్నా... మనం కలం స్నేహితులుగా ఉంటే చాలదూ? . మీరెవరో ఎలా ఉంటారో నాకు తెలిసి నేనెవరో, ఎలా ఉంటానో మీకు తెలియక పోవడం అవ్యాయంకాదా అని మీ వాదన లోపంలో జరిగే ఆ కేక అవ్యాయాల్లో ఇదొకటి అనుకోండి.... కాని ఈ అవ్యాయంవల్ల ఎవ్వరికి నష్టం లేదనే అనుకుంటున్నాను... ఉత్తరాలలో స్నేహం చేయడంలో ఉన్న తృప్తి, ఆనందం మనం కలుసుకున్నప్పుడు ఉంటాయంటారా?....పైగా ఉత్తరాలు వ్రాసుకుంటుంటే రచనాపాటవంకూడా పెరుగుతుంది.... నాకోసంగతి జ్ఞాపకం వస్తున్నది ఇది కథనుకుచేరు—యథార్థంగా జరిగిందే.

ఇదివేను స్కూలుఫైనల్ చదువుతున్న రోజుల్లో జరిగినట్లు గుర్తు రేడియోలో ఒక ఆర్టిస్టు పాట మాప్రక్కింటి అమ్మాయికి బాగా వచ్చింది అప్పుడామె బి ఏ చదువుతుండేది....ఇప్పుడు స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్సుగా పనిచేస్తున్న దటలెండి ఆమె ఆరోజుల్లో ఆ ఆర్టిస్టు పాట చే ప్రాణమిచ్చేది క్రమంగా ఆమెలో ఆ ఆర్టిస్టుమీద ప్రేమ కలిగి రేడియోస్టేషన్‌లో అతనిఎడ్రస్ ఎలాగో కనుక్కొని ఉత్తరాలు వ్రాసుండేది అతనూ సమాధానములిస్తూండేవాడు. ఇద్దరి ఉత్తరాలలోనూ ప్రేమ ప్రవహించింది ఇవి అతడి చూడాండే ఉండలేక ఒకరోజు ఆమె అతనింటికి వెళ్ళేటికి గుడెలదిరిపోయినంతపనైనదట.. అతను అంగంగానే ఉంటాడు కాని ఏలాభం అంధుడట ఆమెకు వ్రాసిన సమాధానాలన్ని శిష్యుడికి చెప్పి వ్రాయించే వాడట అతను తనను మోసం చేశాడని నిందించిందామె. కళ్ళు లేకపోయినా మైన జీవితానికి అలవాటు పడిన పద్మ హృదయం ఉందనీ; పెళ్ళి చేసుకుందామనీ డబ్బుకూ, గౌరవానికి లోటులేదని అతను ప్రాధేయపడితే ఆమె ఒప్పుకోలేదు తర్వాత కేం జరిగిందదుకున్నారూ పాపం ఆ అర్టిస్టు ఆ రెంగ చేతనే కళ్ళు మూశాడట....దానితో ఆమెకు మనశ్శాంతి లేకుండా పోయింది. తల్లిదండ్రులు ఎంత చెప్పినా వినకుండా పెళ్ళి చేసుకోడం మానివేసి, ఉద్యోగం చేసుకొని బ్రతుకు తున్నది.

దీనికి మీరేమంటారు. వ్యక్తిగత బలహీనత అంటారేమో!.... లేదా ఆమె మీ రైనట్లయితే అప్పుడు చటుక్కున ఆ ఆర్టిస్టును పెళ్ళి చేసుకునే వాడినం టారు ఒకరు ఇంకొకరు ఎలా అవుతారు చెప్పండి....ఎవరి మన స్తత్వాలు వారివి,

మనిషి ఏ కాంతంలో సుఖంచ లేడన్నమాట ఎంతవరకు నిజమోగాని. నా మటుకు ఏం అనిపించేదంటే ఏ కాంతంలోనే ఊహా ప్రపంచం కట్టుకొని ఆనందించ వచ్చునని ఒక్కొక్కసారి అని పించేది—ఇది ఎంతవరకు సాధ్యమా అని. ఇప్పుడిప్పుడే ఒక నిరర్థానకు వచ్చాను. ఈ బలిసిన నాగరిక ప్రపంచంలో సాధ్యంకాదని, అదే సాధ్యమైనట్లయితే మీ కథలు ఉత్తరాలు వ్రాయడమే జరిగేదికాదు. పృష్ట్యాదినుండి ఇప్పటివరకు జరిగిన మానవ నాశన పరిణామాలు చూస్తే సృష్టికర్తకూడా మొదట్లో ఏకాంతాన్ని అంగీకరించి, తర్వాత తన కార్యకలాపాల మధ్యనే ఆ ఏకాంతాన్ని బ్రద్దలు కొట్టుకు వస్తాడు.

(ప్రథమంగా పురుషుడినే సృష్టించి విధాత భూమికి వదిలాడని కథా అందరూ చెప్పేది. ఆ పురుషుడొకడూ తిరుగుతూంటే ఏదో వెలితి అని పించి, అతణ్ణి జీవిత చేయడానికి సృష్టికర్త స్త్రీని సృష్టించాడు. నా శ్రీ ధరికి భార్యా—భర్తల సంబంధం కల్పించి కుటుంబాన్ని పెంచాడు. వాళ్ళ పని అయిపోయినట్టు తన దగ్గరకు పిలిపించుకున్నాడు. ఆ కుటుంబానికి వరి కుటుంబాలై చివరకు విశ్వమానవ కుటుంబమైంది. అందుకే ఏకాంతాన్ని ఊహించిన సృష్టి కర్తకే అందులో లోపం కనిపించింది. కాబట్టి సృష్ట్యాదినుంచే సౌర్యంకాని ఏకాంతం ఇప్పుడసలే కుదరదనిపిస్తుంది

అయినా లౌకిక ప్రపంచంలో ఒక్కొక్కసందర్భంలో ఏకాంతంకూడా మనకు అవసరంకలిండి ఏకాంతంలో ఊహలలో విహరించవచ్చు ఆత్మపరిశీలన చేసుకోనూ వచ్చునిపిస్తుంది ఎదుటి వ్యక్తితో మాట్లాడు తున్నప్పుడు ఒక్కసారి తన లోపాలను తాను తెలుసుకోలేడు ఉన్న లోపాలను సమరించుకోవడానికి ప్రయత్నిస్తాడుకూడా తర్వాత ఏకాంతంలో ఉన్నప్పుడు తమ లోపాలను తమ అంతశ్చరణమే ఎత్తి చూపుతుంది. మంచీ—చెడూ ఆలోచించుకునే అవకాశమది. గుర్తించిన లోపాలను దిద్దుకోగలిగిన వాళ్లు ఉత్తములవుతున్నారు. గుర్తించని వాళ్ళు నైతిక పతనం చెందుతున్నారు.

ఏమిటిదంతా వ్రాస్తున్నదని విసుగ్గా ఉందా — మానేస్తాలెండి .... ఎందుకిదంతా ప్రాశానో నాకూ తెలియదు. కాకపోతె ఇది నా హృదయానికి దర్పణం కావచ్చు.

ఈ పాటికి మీ అమ్మగారూ పరోజ వచ్చి ఉంటారను కుంటాను.

ఇంక ఉంటానుమరి....పరీక్షలు దగ్గరికొస్తున్నాయి—చదువుకోవాలి.

మీ స్నేహ పాత్రురాలు

మాధవి.

"ఏమిటో— ఇంతవరకు మాధవిని అర్థం చేసుకోలేక పోతున్నాను. ఇంత కలిగిన ఇంటి ఆడపిల్ల ఉత్తరాలు వ్రాస్తే మనిషి ఏకాంతాన్ని ఎక్కువగా కోరుకుంటాడనుకోలేదు.... ఆ మె వ్రాసినట్టు, దూరంగా ఉండి ఉత్తరాలు వ్రాసుకోవడంలో తృప్తి ఆనందం ఉంటాయి. కాని ఏవ్వాళ్ళు ఒకరి కొకరు చూడాలనే కుతూహలం కలగకుండా ఉంటుంది. ఆమె ఉత్తరాల ధోరణినిబట్టి చూస్తే ఆమెలోకూడా ఏదో లోపం ఉన్నట్టుంది ఆ లోపం తెలియకుండా ఉండటానికే ఎవరితోనూ కలవకుండా ఏకాంతంగా ఉండటానికే అభిలషిస్తున్న దేమో!.... లేకపోతే ఆమె స్వభావమేఅంతేనేమో!" అనుకున్నాడు మధు

ఆగిపుల్ల గీసి సిగరెట్ ముట్టిస్తుంటే వ్రేకికి ఉన్న ఉంగరం కనిపించేసరికి శోభారాణి జ్ఞాపకం వచ్చింది మధుకు.

"ఎలా ఉందో రాణి....దూరంగా నైనా అప్పుడప్పుడు కనిపిస్తుండ మంది... మళ్ళీ అటు తిరిగి చూడలేదు తను... అయినా అక్కడకు ఏ మని వెళ్లాడు తను—ఇల్లు ఖాళీచేసిన తరువాత... పోనీ తెలిసిన వాళ్ళనువలకరించే వెపతో వెడదామన్నా పద్మమూలాన

తలెత్తకుండా అయిందిగా .. అమ్మా సరోజ ఒకసారి వెళ్లి శోభారాణిని చూసి వస్తామంటే తప్పే పడబ్బాడు పద్మచేసిన అల్లరి బయటపడుతుందేమోనని భయపడ్డాడు.

"మంచి పిల్ల రా పాపం....మనమంటే ఎంతో ప్రాణం పోనీ ఒకసారి చూసివస్తే వేం?" అని అమ్మంటే తప్పే మాట్లాడ లేక పోయాడు

పద్మనేంగితి వచ్చేటప్పటికి మధు ఆలోచనలు అమె మీదకు మళ్ళాయి

"ఆ రోజు పద్మ అనవసరంగా ఉదేశంలో అలరి పెట్టిన తరువాత తన తప్పు తెలుసుకొని బాధపడే స్వభావం కలదని తను అనుకో లేదు..... ఒక రకంగా పద్మ పెళ్ళి చేసుకోడానికి ఎలా ఇష్టపడుతున్నది....డేవిడ్‌కు పద్మ ప్రవర్తని తెలియకుండా . లా ఉంటుంది. ఆతన చెల్లి లుకూడా పద్మ ఆఫీసు లో పనిచేసేది... ....తెలిసినా పద్మా అందానికి ముగ్ధుడై పెళ్లికి సిద్ధపడి ఉంటాడు ఏమైనప్పటికీ డేవిడ్‌ను మెచ్చుకోవాల్సిందే... పద్మ లాంటి పొసెటీ గరల్స్ మొదలు ఎలా తిరిగినా కొన్నాళ్ళకు తమ బ్రతుకులకుతాము విసిగిపోయి, తామల్లిన సాలెగూడులో తామే యిరుక్కొని ఇక వీలులేక చివరకు ఎవరిని ఒకరినో పెళ్ళి చేసుకోడానికి తయారవుతారేమో! అనుకున్నాడు మధు ఆ ఆలోచనలో ఎప్పుడు నిద్రపట్టిందో అతనికి మరి.

శోభారాణి మంచ మెక్కి ఇరవై రోజులు అవుతున్నది,ఈ ఇరవై రోజుల్లో ఇదరు డాక్టర్లను మార్చాడు మనోహర్లాల్ ఎన్నిఇంజక్షన్లు వాడినా మందులు వాడినా ఆమె దుర్గత ఏ మాత్రం తగ్గలేదు ఫలానా జబ్బని ఏ డాక్టరూ నిర్ణయించ లేక పోతున్నాడు మూడో డాక్టర్ కూడా మారాడు. ఒక రోజున మనోహర్ లాల్‌ను ఇవతలి గదిలోకి పిలిచి ఆ డాక్టర్ "మందులు పనిచేయడం కష్టంపట్టే!ఆమె మానసికంగా ఏదో బాధ పడుతున్నది. "అన్నారు.

"ఏం చేయను డాక్టర్! ఆమెను ఏమి అడిగినా చెప్పడం లేదు....ఎలాగైనా సరే మీరామెను బ్రతికించాలి " అని ప్రాధేయపడ్డాడు మనోహర్ లాల్ .

"ఎన్ని మందులు వాడినా ఆమె మనశ్శాంతిగా ఉంటేనే పనిచేస్తాయి.... ఆమెకు మీరంటే భయమా?"

"అదేం లేదు డాక్టర్!"

"ఈమె మీకు మూడవ భార్యటగా? డాక్టర్ వంక చూడలేక పోయాడు మనోహర్ లాల్, నీవు ఆమెకుఅన్యాయం చేశావ్ అన్నట్టుగా తోచింది డాక్టరు ప్రశ్న.

"క్షమించండి....డాక్టర్ గారు కొన్ని ప్రశ్నలు అక్కడ తప్పవు.

"పర్వాలేదు డాక్టర్!' అభిమాన పడుతూ అన్నాడు మనోహర్ లాల్ .

"ఆమె మీద మీకు పరిపూర్ణమైన నమ్మకం ఉందా!"

ఆమె ప్రవర్తనలో నా కెప్పుడూ అపనమ్మకం కలగలేదుడాక్టర్!'

వెళ్ళి మిమ్మల్ని డాక్టర్ పిలుస్తున్నాడు అన్నాడు శోభారాణి తల్లితో. ఆమె గదిలోకి వెళ్ళింది. మనోహర్ లాల్

'పోనీ, వెళ్ళకముందు ఆమె ఎవరినైనా ప్రేమించిందేమో, మీకేమైనా తెలుసా!'

"ఉహూ.... అటువంటిది కూడా ఏముండదు....అయినాఅవివాయాలు మా అంతర్గతరిని అడగండి"అంటూ మనోహర్ లాల్ శోభారాణి పడుకున్న గదిలోకి దృష్టి రాణిమీద పడింది. ఆమెముఖంలో అనుమానించ దగిందేమీ కనిపించలేదా యనకు, "మనస్సులో దేన్ని గురించో బాధపడుతున్నట్టుంది." అనుకున్నాడు. రాణి అతనివంక చూసి" కూర్చుండి... నిలబడారేం?" అంది. కుర్చీ మంచానికి దగ్గరగా లాక్కొని కూర్చున్నాడు

"నీ దేదో మనస్సులో పెట్టుకొని బాధపడుతున్నావు శోభా!.... అందుకే మందులు పనిచేయడం లేదంటున్నాడు డాక్టర్!"

తేలిగ్గా నవ్వి ఊరుకుంది శోభారాణి.

"నాతో చెప్పు శోభా!....నీకేం భయ పడకు....నీవు ఏది కావాలంటే అది చేస్తాను.

"ఇప్పుడు నాకేం తక్కువ చేస్తున్నారనీ మీరు....

శోభారాణి తల్లి గదిలోకి వచ్చింది.

"డాక్టర్ వెళ్ళిపోయాడా?" తల్లిని అడిగింది.

"లేదమ్మా—పిలవనా?"

"వద్దు....ఏమండీ—ఇంకానా కేమందూ వదు....అదే తగ్గిపోతుంది.... డాక్టర్‌తో చెప్పేయండి " అంది.

"అదేమిటి....మందువద్దంటే ఎట్లా?" అని మనోహర్ లాల్ డాక్టర్ దగ్గరకు వెళ్లాడు

"ఆమె కూడా ఏమీ తెలియచన్నది నేట్ట!.... నా ఊహ మాత్రం తప్పు కాదు, ఆమె మానసికంగా బాధ పడుతున్నది....ఆమె నిద్దర్లోగాని, అవసారంలోగాని ఉన్నప్పుడు ఏమైనా పలుకరిస్తుందేమో తనిపెట్టండి....వస్తాను." అంటూ డాక్టర్ వెళ్ళిపోయాడు.

మనోహర్లాల్ కూర్చున్న చోటు నుంచి లేవలేదు.

"నిజంగానే తను శోభారాణి మెడకు ఉరిశ్రాడు కట్టాడు అప్పుడు ఎంతమంది చెప్పినా వినలేదు తను....పెళ్ళి అయినప్పటి నుంచి శోభ పడపడిలో అనుమానించదగింది ఏమీ కనిపించ లేదు అవినీతిగా ప్రవర్తించ దలచుకుంటే ఆ మె కు అవకాశం లేక పోలేదు. ఆధారణే కనిపించలేదు ఆమెలో ఒకసారి తనకోసం ప్రయత్నించిన వాడికి గుణపాఠం కూడా చెప్పిందామె ....వయస్సులో ఉన్నదికాబట్టి తనకు సంసార సుఖంలేదని మనస్సులో బాధ పడుతున్నదేమో!....లేకపోతేఏవరినైనా ప్రేమించి అది ఫలించదని తెలిసి భెంగ పడుతున్నదేమో!" అన్న ఆలోచనలు మనోహర్లాలులో చెలరేగుతున్నాయి

"ఈ పరిస్థితిలో తనేం చేయగలడు? ....ఒక వేళ నిజంగానే శోభ ఎవరినైనా ప్రేమిస్తుంటే తను అతడ్ని తెచ్చి అప్పగించగలడా?... తను అలా చేసినా, తన బౌదార్యాన్ని మానవతా స్వార్థాన్ని చూసి లోకం హర్షిస్తుందా?... ఎంత నవ్వుల పాలైపోతాడు తను?" అనుకుంటూ మనోహర్లాల్ లేచి శోభారాణి గదిలోకి వెళ్ళారు.

శోభారాణి చేతుల్లో మురళీకృష్ణుని విగ్రహం నవ్వులు చిందుతున్నది, ఆమె కళ్లల్లో నిశ్చునిండాయి ఆ కన్నీళ్ళ మధ్య విగ్రహంలో ఆ మె కు మధు సాక్షాత్కరించాడు. ఆమెమనోహరాలు లోపలినవచ్చింది కూడా గమనించలేదు. ఆమె చేతిలోకి విగ్రహాన్ని వదానికిహత్తు కోడం, ముద్దాడడం, మనోహర్ లాల్ చూసి గది గుమ్మంలోనే ఆగిపోయాడు ఆమె కళ్ళల్లో నీళ్ళు కూడా కనిపించి మనోహర్ లాల్ లో ఏదో ఊహకదలింది.

'మధు మురళీకృష్ణా!....నిన్ను చూచి నవ్వుతున్నావా?....అవునే,... నీకు నవ్వుగానే ఉంటుంది .... నేను నీ దగ్గరకు రాలేను....ఏమిటో నవ్వూ రాలేదంటు న్నావా? ....నన్ను కరుణించు....వచ్చి నన్ను పాలించు .... నాకీబ్రతుకేందుకు ....కృష్ణ మధూ!....ఎక్కడున్నావ్ .... మధు కృష్ణయ్యా....నాకు శాంతి కలిగించు...."పరవశమై అంటున్నది శోభారాణి

మనోహర్ లాల్ చలించిపోయాడు—ఏమీ మాట్లాడకుండా ఉన్నాకూడ నిన్నా సాలు కూడా పైకి రానీయకుండా శోభారాణి వంకచూస్తున్నాడు కాని ఎంత ఆపుకుందామని ప్రయత్నించినా ఆగకుండా దగ్గు వచ్చింది. శోభారాణి ఉలిక్కిపడి చేతిలోని విగ్రహాన్ని దిండుక్రింద పెట్టబోయింది. కాని బలహీనంతో వారిగి ఆ పని చేయలేక పోయింది

"ఎందుకు శోభా అంతభయం?.... ఆ విగ్రహం నేను చూడకూడనిదేమీ కాదుగా!" అంటూ మనోహర్ లాల్ వచ్చి కుర్చీమీద కూర్చున్నాడు.

శోభారాణి బెదురు బెదురు గా చూసింది.

"నీకు భయంలేదు శోభా!....నీకి మురళీ కృష్ణుడి మీద ఇంతభక్తి. ప్రేమ ఉన్నాయంటే నాకు మటుకు సంతోషం కాదూ!....ఆయనమనుపూజిస్తానంటే నేను కాదంటానా?" అంటూ మనోహర్ లాల్ శోభారాణి తల నిమిరాడు.

శోభారాణి కళ్లు శ్రావణ మేఘాలు అయినాయి.

"ఈయనమ తాను వంచిస్తున్నదా?". అని ప్రశ్నించుకుంది.

చెక్కిళ్ళ మీదుగా కారిపోతున్న కన్నీళ్ళను తుడుచుకోవానికిగాని, తలనిమురుతున్న మనోహర్ లాలును వారించడానికి గాని శోభారాణి ప్రయత్నించ లేదు.

"పడవకు శోభా!....నీవేం తప్పుచేశావని....ఊహూ....ఊరుకో....అసలే జబ్బుగా ఉన్నావు" అన్నాడు ఓదార్పుగా

శోభారాణి ఏదో చెబుదామనుకుంది. కాని ఎలా చెప్పాలో తోచక మాటల్ని మింగేసింది.ఇంతలో ఆమె తల్లి గదిలోకి వచ్చి" ఇదివరకు వక్క భాగంలో ఉండిపోయిన జానకమ్మ, కూతురు వచ్చారు శోభా!" అంది.

"వచ్చారా!....గదిలోకి, తీసుకురా!" అంది శోభారాణి. ఆమె ముఖంలో వెల్లివిరిసిన ఆనందాన్ని చూసి ఆ కార్య పడ్డాడు మనోహర్ లాల్ . "ఎంతో ఆత్మీయులు వచ్చినంతగా సంతోషపడు తుంటే మిటి?" అనుకున్నాడు.

జానకమ్మ, సరోజ గదిలోకి వచ్చారు. వాళ్ళను చూచి శోభారాణి లేచి కూర్చుందామని ప్రయత్నించింది. సగం వరకు లేచిన మనిషి ఇక లేవలేక మళ్ళీ వాలి పోయింది.

"పడుకో శోభా ఫర్వాలేదు." అంటూ జానకమ్మ దగ్గరకు వచ్చి "అయ్యో....ఎంత చిక్కి పోయావ్ ...." అంది.

మనోహర్ లాల్ గదిలోంచివెళ్లాడు.

శోభారాణి జానకమ్మ చేతుల్ని పట్టుకొని ప్రక్క లో కూర్చోపెట్టుకొని "కూర్చోవరో జా!" కుర్చీ వైపు చూపిస్తూ అంది.

శోభారాణి జానకమ్మను లలితమేమ నమాచారాలను అడిగి తెలుసుకుంది. తల్లితో కూడా ముభావంగా మాట్లాడే దల్లా జానకమ్మతోను సరోజతోను, నీరసాన్ని తెచ్చుకోయకుండానే కబుర్లు చెబుతున్నది మనోహర్ లాల్ గదిలోకివచ్చి "ఎక్కువగా మాట్లాడకు శోభా—నీరసం వస్తుంది" అని హెచ్చరించాడు.

"పడుకోమ్మా—ఇంకామేంవెళ్లాస్తాం!" అంది జానకమ్మ.

"పర్వాలేదు కూర్చోండి... జర్లీ ఏమున్నది?....మధుబాబు బాగున్నారా? ....మీరు వెళ్ళిపోతే నాకు ఏమీ తోచడం లేదు....మధుబాబు ఇల్లు ఖాళీ చేయక పోతే ఎంత బాగుండేది " అంది శోభారాణి,

"మధుబాబూ!... మధుమురళీకృష్ణా" అని లోలోపలే మననం చేసుకుంటున్నట్టు గొణుక్కున్నాడు మనోహర్ లాల్ ,

"మధూ — ఎక్కడున్నావ్?" అని అంతకుముందు శోభారాణి ఆడుకున్న మాటలు మనోహర్ లాలుకు స్మరణకు వచ్చాయి.

"ఛా—ఏమిటి తను ఆలోచిస్తున్నది. ....మురళీ కృష్ణుడిని ఉదేశించే అని ఉంటుంది శోభ" అనుకున్నాడు.

జానకమ్మ, సరోజ వెళ్ళడానికి లేచారు.

"సరోజా....ఆ కుంకుమ భరిణ తీసుకురా!" అంది శోభారాణి

సరోజ ప్రక్కగా ఉన్న డ్రెస్సింగ్ టేబిలు మీది కుంకుమ భరిణతెచ్చి శోభారాణి చేతికిచ్చింది ఆమె ముందు కుంకుమ పెటుకొని సరోజను దగరకు పిలిచి బొట్టుపెట్టింది. సరోజ మళ్ళీ ఆ భరిణ తీసుకువెళ్ళి యథాస్థానంలో పెటింది.

"ఇటురా సరోజా" అంది శోభారాణి,

సరోజ దగరకు వెళ్ళినిలుచుంటే శోభారాణి ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకొని, 'నీ పెళ్ళిదాకా నేను బ్రతుకుతానని నమ్మకంలేదు....నా జ్ఞాపకంగా ఈ బహుమానం ఉంచుకో!" అంటూ శోభారాణి తన వేలికిఉన్న వజ్రపుటుంగరాన్ని తీసి సరోజ వేలికి పెట్టింది మనోహర్ లాల్ , శోభారాణి తల్లి ఆశ్చర్యంగా చూస్తున్నారు.

"వద్దు శోభారాణీ! ..." అని సరోజ ఉంగరం తీయబోతుంటే 'నేను సంతోషంగా ఇస్తున్నా సరోజే!....కాదనకు" అంది శోభారాణి

"నీకు నయమౌతుంది. శోభా.... నీవు ఊరికే బెంగపడుతున్నావు " అంది జానకమ్మ

జానకమ్మ, సరోజా వెళ్లిపోయారు. వాళ్ళతోపాటు శోభారాణితల్లి మర్యాదగా వెళ్ళింది మనోహర్ లాల్ ఘంటం దగ్గరకు వచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

"ఏమండీ— మీకు శోభం వచ్చింది, సరోజకు ఉంగరం యిచ్చానని" ముఖంలోకి చూస్తూ అంది రాణి

"లేదు శోభా!....నీకు నీళ్ళమీద ఇంత ఇష్టం ఉందని ఎప్పుడూ అనుకోలేదు.... కాని ఆ మధు బాబుకు గురించి అంతా అలా అనుకున్నారేం?" అన్నాడు మనోహర్ లాల్ ఆమె భావాలను ముఖంలో వెదకజాలానికి ప్రయత్నిస్తూ.

"అదెవత్తో వచ్చి అయన్ను ఆవసరంగా అల్లరి పెట్టింది ఆ రోజంతా ఎంతో బాధపడ్డాడు మధుబాబు" ఎటో చూస్తూ అంది శోభారాణి

"ఆమె అనవసరంగా అల్లరిపెట్టిందనీ అతను బాధపడ్డాడనీ శోభకు ఎట్లా తెలుసు?" అని ప్రశ్నించికున్నాడు మనోహర్ లాల్ .

కొన్ని నిమిషాలు మౌనంగా గడచిపోయాయి ఎవరి ఆలోచనలలో వాళ్లున్నారు. శోభారాణి ఏమిటోమాట్లాడాలన్నట్టుగా అతనివంక చూసింది.

"ఏమిటి శోభా!" అన్నాడు మనోహర్ లాల్ .

"భగవంతుడు తనబిడ్డల్ని తమిస్తాడు కదూ!"

"ఎందుకు తమించడు?"

తప్పు చేసినా తమిస్తాడా?"

ఏం సమాధానంచెప్పాలో మనోహర్ లాలుకు అరం కాలేదు

"మాటాడరేం....తమించడుకదూ?"

"భగవంతుడు ప్రేమ స్వరూపుడంటారు శోభా!....తప్పు చేశారు కదా అని తన బిడ్డల్ని దూరంచేసుకోలేడు." మనోహర్ లాల్ తనకు అలవాటు లేని మాటలేవో శోభారాణి తృప్తికోసం మాట్లాడుతున్నాడు

"అయితే మీ బిడ్డల్ని మీదు ఎందుకు దూరం చేసుకున్నారు?"

అదిరిపోయాడు మనోహర్ లాల్ ఇంతసూటిగా శోభారాణి అంటుందమోలేదు, ఇంకేదో చెపుతుందనుకున్నాడు. అది తన మీదనే తిరిగేప్పటికి వెంటనే సమాధానంచెప్పలేకపోయాడు.

'నా కోసం మీ బిడ్డల్ని దూరం చేసుకున్నారుకదూ!....పోనీ నావల్ల మీరేం సుఖంపొందారుగా?నాకేం సుఖమిచ్చారు?'

'కాదు శోభా!.... వాళ్ళు పొర్ధపరులు....నేను పెళ్ళిచేసుకుంటే ఉమ్మడి ఆస్తిలో తమకు ఎక్కువ అధికారం ఉండదని, వాటాలు పంచుకొని వాళ్ళే దూరంగా వెళ్ళిపోయారు."

శోభారాణి అదోలా నవ్వింది.

"ఎందుకూ నవ్వుతావు?'

"వాళ్ళు స్వార్థపరులంటే నవ్వొచ్చింది....స్వార్థపరులు కానిదెవరు?"

మనోహర్ లాల్ కు చెన్నుచరచినట్లయింది— 'నీవుమటుకు స్వార్థపరుడివి కాదా' అన్న అర్థస్సురించింది

'నాకు బ్రతకాలన్న ఆశలేదు.... వంశాలకుపోకండి....మీరూ పెద్దవారైపోయారు....ఒక వేళ వాళ్ళదే తప్పయినా మీరు క్షమించండి....మీరంతా కలసి ఉండండి...

'ఎందుకు శోభా అంత అధైర్యపడతావు!....ఈ ఊళ్ళో నీ జబ్బు వయం కాకపోతే మద్రాసు తీసుకుపోతాను '

మరోసారి నవ్వి ఊరుకుంది శోభారాణి

'నీకు చాలా అన్యాయం చేశాను శోభా!'

ఆశ్చర్యంగా చూసింది శోభారాణి ఆ చూపులు "ఇన్నాళ్ళకు తెలుసుకున్నారా!"అని ప్రశ్నిస్తూన్నట్టువ్నాయి.

"ఎవరూ ఎవరికీ అన్యాయం చేయలేదు....గీతలో వ్రాసిపెట్టింది తప్పదుగా....

"నేను నిన్ను పెళ్ళిచేసుకోలేకపోతే నీ గీత బాగానే ఉండేది ధనవంతుడినవే అహంకారమూ మీ వాళ్ళ నిస్సహాయత నన్ను మూర్ఖుడ్ని చేశాయి....

"నామూలంగా వాళ్ళఋణ విముక్తులైనా మిమ్మల్ని కృతఘ్నురాలిగా చూశాను... క్షమించండి...."

"ఛా—అదేం మాటలు!.... నన్నెంత శ్రద్ధగా చూసే దానివో నాకు తెలియదూ!" అన్నాడు మనోహర్ లాల్

"మీకోసం ఎవరో వచ్చారు"అంటూ గదిలోకి వచ్చింది శోభారాణి తల్లి. మనోహర్ లాల్ గదిలోంచి వెళ్ళిపోయాడు.

ఏం తల్లీ—నీకేదో మనస్సులో బాధపడుతున్నావని డాక్టర్ అన్నాడు ... నాతో చెప్పకూడదూ? .... కన్నతల్లి దగ్గర కూడా దాపరికమేనా?"ప్రక్కలో కూర్చుంటూ అంది తల్లి

శోభారాణి కళ్ళల్లో నీళ్ళునిండాయి

"తన మనస్సులోని సంగతి మనోహర్ లాల్‌కు చెబుదామనే ఇంద్రా

(మిగతా 8వ పేజీలో)

చేనేతనిధులు ఎంతవరకూ సద్వినియోగం అవుతున్నాయి?

భారతదేశంలో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ ప్రధానమైన కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతూవుంది. దేశం మొత్తంమీద యీ పరిశ్రమపై షుమారు 2 కోట్ల మంది ప్రజలు ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఆధారపడి వున్నారని పెద్దలు చెప్పుచున్నారు.

మహాత్మాగాంధీ ప్రారంభించిన ఖాదీ వుద్యమం యీ చేనేత పరిశ్రమకు నవ జీవంపోసింది. చితిలోపడికి, చితితో సేనిన బట్టనే ధరించవలెనని ప్రచారం దేశ వ్యాపితంగా జరిగినది. క్రమేణా మన దేశం స్వాతంత్ర్యాన్ని పొందింది. స్వాతంత్ర్యం పొందినప్పటినుండి పూజ్య బాపూజీ చెప్పినట్లుగా కుటీర పరిశ్రమల రక్షణకై మన కాంగ్రెస్ ప్రభుత్వం శక్తికొలది ప్రయత్నిస్తూవుంది.

భారతదేశంలోవున్న 44 కోట్ల జనాభాలో చేనేతపరిశ్రమపై జీవించే 2 కోట్ల ప్రజలయొక్క క్షేమాన్ని కోరి మిగిలిన 42 కోట్ల ప్రజలు ధరించే మిల్లు గుడ్డమీద గజం॥ కి 12 నయాపైసలు మొదలు 150 నయాపైసలు వరకు పన్ను విధించి దానిద్వారా వచ్చే డబ్బును దేశంలోని 2 కోట్ల చేనేత ప్రజల క్షేమం